GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 23-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# "భూమి కోసం వృద్ధుడి పోరాటం..

# రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన"


- "రెవెన్యూ పొరపాట్లకు ప్రజలు ఎందుకు బలవ్వాలి..?"
- "ఫైళ్లు తిరుగుతున్నాయే గానీ.. బాధితుడికి న్యాయం ఎప్పుడు..?"
- "82 ఏళ్ల వృద్ధుడు కార్యాలయం ముందు కూర్చోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది..?"
- "పాస్‌బుక్ ఇచ్చిన భూమి ఇతరుల పేరుకు ఎలా వెళ్లింది..?"
- "ప్రజాపాలనలో ఫిర్యాదు చేసినా పరిష్కారం లేదా..?"
- "న్యాయం కోసం వృద్ధుడి నిరసన.. స్పందించే అధికారులెవరు..?"
- "రెవెన్యూ శాఖ నిర్లక్ష్యమా.. లేక వ్యవస్థ వైఫల్యమా..?"
- "అధికారుల చుట్టూ తిరుగుతున్న ప్రజలకు పరిష్కారం ఎక్కడ..?"
- "వృద్ధుడి ఆవేదనకు సమాధానం ఎవరు చెబుతారు..?"
- "ఆస్తి రక్షణలో రెవెన్యూ వ్యవస్థ బాధ్యత ఎక్కడ..?"

4లో

## జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో

# రక్త పరీక్షలకు బ్రేక్...!

- ల్యాబ్ సిబ్బంది లేక రోగుల పడుతున్న ఇబ్బందులు
- ఖాళీ కుర్చీ దర్శనం.. పరీక్షల కోసం రోగుల నిరీక్షణ
- ప్రభుత్వ ఆసుపత్రిలో సేవల లోపం.. ప్రైవేట్ వైపు ప్రజల పరుగులు
- నెల రోజులుగా రక్త పరీక్షలు నిలిచిపోయాయా..?
- వైద్య సేవల్లో నిర్లక్ష్యం.. చర్యలు ఎప్పుడు..?
- ఉచిత వైద్యం కోసం వస్తే.. అదనపు ఖర్చుల భారం
- రోగుల ఆవేదన: సిబ్బంది కొరతకు చెక్ పెట్టాలి
- ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అందక ప్రజల్లో అసంతృప్తి




7లో

# "స్పార్క్" తో ఖాకీ కిడ్స్‌కు విజయ మార్గం చూపిన జిల్లా ఎస్పీ

- ఖాకీ కుటుంబాల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్
- లక్ష్యం, క్రమశిక్షణతోనే విజయం సాధ్యం: జిల్లా ఎస్పీ
- పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఖాకీ కిడ్స్‌కు ప్రత్యేక మార్గదర్శనం
- విద్య, వ్యక్తిత్వ వికాసంపై 'స్పార్క్' కార్యక్రమంలో అవగాహన
- ఖాకీ కిడ్స్ కోసం స్టడీ హాల్ ఏర్పాటు దిశగా జిల్లా పోలీసు శాఖ
- భవిష్యత్ విజయాలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి: ఎస్పీ పరితోష్ పంకజ్
- పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

5లో

# జనాభా లెక్కలని వచ్చి.. ఆభరణాలు అపహరించి!

**యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన**

యాచారం, మే 22: జనాభా లెక్కల కోసం వచ్చానని మాయ మాటలు చెప్పిన ఓ దుండగుడు వృద్ధురాలి మెడలో నుంచి నాలుగు తులాల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయాడు. ఈ ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్నది. సీఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం..మండల కేంద్రంలోని యాచారం పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న గాండ్లగూడ గ్రామానికి చెందిన దేవరకొండ పోచమ్మ ఉదయం తన ఇంటి ముందు ఆరు బయట కూర్చొని ఉంది. బైకుపై హెల్మెట్ ధరించిన గుర్తు తెలియని వ్యక్తి నేరుగా పోచమ్మ ఇంటికి వచ్చాడు. తాను జనాభా లెక్కల కోసం వచ్చానని.. వివరాలు చెప్పాలని మాటలు కలిపాడు. మాయ మాటలు చెప్పిన ఆ దుండగుడు.. ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడుతో పాటు చెవి కమ్మలను బలంగా లాగాడు. పోచమ్మ చెవి కమ్మలను దుండగుడు బలంగా లాగడంతో ఆమె చెవులకు గాయాలయ్యాయి. చోరీకి పాల్పడిన నిందితుడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# 48 గంటల్లోనే నిందితుడి అరెస్ట్.. రూ.9.53 లక్షల నగదు స్వాధీనం



సుల్తాన్‌బజార్, మే 22 : సంచలనాత్మక నగదు రవాణా దొంగతనం కేసును సుల్తాన్‌బజార్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని గుల్బార్గాలో పట్టుకొని రూ.9,53, 760 నగదును స్వాధీనం చేసుకున్నారు. సుల్తాన్‌బజార్ పీఎస్‌లో విలేకరుల సమావేశంలో ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లీ సుల్తాన్‌బజార్ ఏసీపీ మైనం మట్టయ్య,సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ జి నరేష్, ఎస్ఐ వేణుధారలతో కలిసి వివరాలను వెల్లడించారు. బోయిన్‌పల్లిలో నివసించే షేక్ రహమాన్ (46) కారు డ్రైవర్. ఈ నెల 19న కారులో క్లియర్డ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాష్ కస్టోడియన్ గద్దం మల్లేష్, మరో కస్టోడియన్, గన్‌మ్యాన్‌తో కలిసి కారు డ్రైవర్ షేక్ రహమాన్ నగదు సేకరణ విధులకు బయలుదేరారు. ఇదిలా ఉండగా వివిధ వ్యాపార సంస్థల(డీ-మార్ట్,మాంగళ్య షాపింగ్ మాల్)నుండి నగదు సేకరించిన అనంతరం ఈ సొమ్మును జమ చేసేందుకుగాను మధ్యాహ్నం 2.20 గంట ల ప్రాంతంలో కోటి బ్యాంక్ స్ట్రీట్ లో ఉన్న ఎస్‌బీఐ ప్రధాన శాఖకు చేరుకున్నారు. ఇద్దరు కస్టోడియన్‌లు కొంత నగదుతో బ్యాంకు లోపలికి వెళ్ళగా వాహనంలోని ఐదు సంచులలో ఉన్న 19 లక్షల నగదుతో తుపాకీతో ఉన్న దుండగుడు తాత్కాలికంగా వాష్‌రూమ్‌కు వె ళ్ళేందుకు గాను వాహనం నుండి బయటికి వచ్చాడు. ఇదే చాన్స్‌గా తీసుకున్న డ్రైవర్ షేక్ రహమాన్ నగదు ఉన్న వాహనంతో పారిపోయాడు. కింగ్‌కోఠి దవాఖాన సమీపంలో వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు. నిందితుడు రెండు నగదు సంచులతో పారిపోయినట్లు గుర్తించారు. కాగా ఆ రెండు సంచులలో డీ-మార్ట్ నగదు సంచీలో రూ.5,88,932, మాంగళ్య నగదు సంచీలో రూ.3,74,533 మొత్తం రూ.9,63,465 దొంగిలించబడిందని గుర్తించా రు. నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు కాగా అధికార పరిధి కారణంగా సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. సీఎస్ఎస్ క్యాష్ కస్టోడియన్ గద్దం మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సుల్తాన్‌బజార్ పోలీసులు 48 గంటల్లోనే కేసును చేధించారు. కింగ్‌కోఠి జిల్లా దవాఖాన సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించగా నిందితుడు స్థానిక హలీం దుకాణం ముందు ఇన్నోవా క్రిస్టాను వదిలి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. కాగా నిందితుడు పారిపోయిన ఆటో డ్రైవర్‌ను అనుసరించగా నిందితుడు లింగంపల్లికి వెళ్ళినట్లు గుర్తించారు. కర్ణాటకలోని గుల్బార్గాకు ప్రైవేట్ వాహనంలో వెళ్ళిపోయినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ కేసు చేధనలో పోలీసులు నిందితుడు, అతడి, భార్య కాల్ డేటా రికార్డ్స్ సాంకేతిక సెల్ విశ్లేషణలో గుల్బార్గా నుండి వచ్చిన అనుమానాస్పద ఇన్‌బౌండ్ కాల్ వెల్లడవడంతో పోలీసులు అక్కడికి చేరుకొని నిందితుడు షేక్ రహమాన్‌ను అరెస్టు చేసి దొంగిలించిన రూ.9,53,760 నగదును స్వాధీనం చేసుకున్నారు.



# గణపవరం గ్రామ శివారులో జరిగిన యువకుని హత్య కేసును చేదించిన కోదాడ పోలీసులు..

- యువకుని హత్యకేసులో 3 నిందితుల అరెస్ట్.
- సాంకేతిక ఆధారాలతో నేరస్తులను గుర్తించిన పోలీస్ బృందం.
- కేసుల చేదనలో పోలీసులు సాంకేతిక నైపుణ్యంతో పని చేస్తున్నారు.
- నేరాలకు పాల్పడితే ఏనాటికైనా చట్టపరిదిలో శిక్షలు తప్పవు.
- ఈకేసులో నిందితులకు త్వరగా శిక్షలు అమలైయ్యేలా పని చేస్తాం..
- కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి.

**కోదాడ మే 22 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ : ఈనెల 15వ తారీఖున కోదాడ రూరల్ పరిధి గణపవరం గ్రామ శివారులో జరిగిన యువకుని హత్యకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అత్యంత సంఘటన మారిన ఈ కేసును పోలీసులు ఛేదించారు అని కోదాడ డివిజనల్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి కోదాడ డి.ఎస్.పి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు చేదన, నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణపవరం గ్రామ శివారులో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు

## రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలలో పని చేసే కార్మికులను మోసం చేస్తున్న రంగారెడ్డి జిల్లా ఏఐటియూసి కార్యదర్శి, మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి




**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికులను మోసం చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా ఏఐటియూసి కార్యదర్శి, మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పారిశ్రామికవాడలలోని పరిశ్రమలలో పని చేసే కార్మికులకు మాత్రమే రాష్ట్ర ముఖ్యమంత్రి వేతనాలు వరిస్తాయని ప్రకటించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల కార్మికులకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కనీస వేతనం 16 వేల రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. కనీస వేతనంలో ఈఎస్ఐ, పీఎఫ్ కట్‌అయి కార్మికుల చేతికి వచ్చేది 13 వేల రూపాయలు మాత్రమే అన్నారు. గేటర్ హైదరాబాద్‌లో బ్రతకాలంటే కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనం 20 వేల రూపాయలు పెంచామని చెప్పుకుంటున్నదంతా డబ్బానే ఇస్కిల్డ్ కార్మికునికి మాత్రమే ఈ వేతనం అమలవుతుందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అంటే హైదరాబాద్ పరిధిలో నైపుణ్యం లేని కార్మికులు(అనుస్కిల్డ్ ఒక కార్మికుని కుటుంబం బ్రతకాలంటే కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు ఎవరి ప్రయోజనాల కోసం దాగి ఉన్నదో అర్థం చేసుకోవాలి కార్మికవర్గం బడా పెట్టుబడిదారుల కొమ్ము కాయడానికే ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్రంలో జీతాలు పెరిగాయని అనుకుంటున్నారు రాష్ట్ర ప్రభధుత్వం నిన్న పెంచినటువంటి వేతనాలు పరిశ్రమలలో పని చేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తాయని అర్థం చేసుకోవాలన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బండారు నర్సమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు,వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ యువత,ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం శుక్రవారం రోజున మండలంలోని నాగినేనిపల్లి, బొమ్మలరామారం, చీకటిమామిడి వడ్ల కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చెయ్యాలని అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, 'తరుగు-తేమ' పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి, యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని, డిమాండ్ చేసారు.సకాలంలో చెల్లింపులు, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని డిమాండ్ చేసారు.రైస్ మిల్లర్లు అందరూ కుమ్ముక్కాయి, రైతులకు బస్తాకు ఒక్కంటికి కోత పెడుతున్న మిల్లర్లపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేసారు.వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ బాల నరసయ్య, సర్పంచులు జ్యోతి బీరప్ప, ఉమాదేవి శ్రీకాంత్, నాగరాజు, మాజీ సర్పంచులు ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, దామోదర్, మరియు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రేష్ట ఆరెంజ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాటర్ ఫిల్టర్ బహుకరణ

**అడిగిన వెంటనే కాదనకుండా దాతృత్వాన్ని చాటిన ఎల్బీనగర్ లోని శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ హైదరాబాద్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఎఫ్ ఎస్ సి ఎ వలిగొండ వారి వినతికి స్పందించిన ఎల్బీనగర్‌లోని శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ యాజమాన్యం తమ సేవాభావాన్ని మరోసారిచాటుకుంది.ఎఫ్ ఎస్ సి ఎ క్లబ్ వలిగొండ వారి సామాజిక బాధ్యతలో భాగంగా,వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై యుగంధర్ గౌడ్ కి బ్లూ స్టార్ బాటిల్డ్ వాటర్ డిస్పెన్సర్ హాట్,నార్మల్ &కోల్డ్ వాటర్ ఫిల్టర్ ను అందజేయడం జరిగింది. ఎఫ్ ఎస్ సి ఏ వలిగొండ వారి సౌజన్యంతో, అందుబాటులో ఉన్న సభ్యుల సమక్షంలో ఈ వాటర్ డిస్పెన్సర్‌ను వలిగొండ పోలీస్ స్టేషన్ అధికారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా,సమాజ సేవలో ముందుంటూ అవసరమైన చోట చేయూతనందిస్తున్న ఎల్బీనగర్ శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని,ఎఫ్ ఎస్ సి ఎ క్లబ్ వారు చేస్తున్న,కార్యక్రమాలను స్థానికులు పోలీసు అధికారులు,సిబ్బంది అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వలిగొండ సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి,ఎఫ్ ఎస్ సి ఎ అధ్యక్షుడు



బత్తిని శెట్టయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు,పోలేపాక నాగేందర్,బత్తిని బాల్ శెట్టి,వెంకటేష్,పాలకూర వెంకటేష్,జిల్లా చందు,పబ్బు వెంకట రమణ,పబ్బు శెట్టయ్య,ఎల్లంకి మురళీ,కీర్తి రమేష్, పోలేపాక బిక్షపతి, సాయిని యాదగిరి ఎఫ్ ఎస్ సి ఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర పేరుతో రీల్స్ చేసే కార్యక్రమం మొదలు పెట్టిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**రైతులు వడ్లు కొనుగోలు కాక ఇబ్బందులు పడుతుంటే సైకిల్ యాత్ర పేరుతో చేస్తున్న రీల్స్ కార్యక్రమం సమంజసమేనా!**

**అంటున్న మూటకొండూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు యెల్లాంల శ్రీధర్ రెడ్డి**

**ఆత్మకూరు(ఎం),మే22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నమస్కారాలు తెలుపుతున్నాను.గురువారం రోజున యాదగిరిగుట్ట నుంచి మోటకొండూరు వరకు స్థానిక (ఆలేరు నియోజకవర్గ)ఎమ్మెల్యే అయినటువంటి బీర్ల ఐలయ్య పెట్రోల్ ధరలు పెరిగినవీ అని సైకిల్ యాత్ర చేయడం జరిగింది. వారి యాత్ర బాగానే ఉంది కానీ వారు ఈ యాత్రలు చేసే దానికంటే ముందు చేయాల్సిన పని ఇంకొకటి ఉంది.రైతులు ఆరుగాలం కష్టపడి పండించినటువంటి వరిపంటను ఐకెపి,పిఎసిఎస్ సెంటర్లలో వడ్లు పోసి నెల ఇరవై రోజులు గడిచిపోతున్న లారీలు రాక హమాలీ వాళ్ళు లేక ఎండనక వాననక ఆ కళ్ళాలలోని రైతులు రాత్రింబవళ్లు కంటికి కునుకు లేకుండా అక్కడే పగిడిగాపులు కాస్తున్నా వారిని పట్టించుకునే నాధుడే లేడు. నేటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ మాత్రం 20శాతం మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది.ఇకనైనా మీరు ఆ కళ్ళాలలో ఉన్న మిగతా 80శాతం వడ్లను మీరు త్వరితగతిన కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ మూటకొండూరు మండల శాఖ తరపున డిమాండ్ చేయడం జరుగుతుంది.కానీ మీరు మీ ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేయకపోగా మీరు కేంద్రం పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచిందని సైకిల్ యాత్ర పేరుతో రీల్స్ చేసే కార్యక్రమం మొదలు పెట్టుకున్నారు.ఆ రీల్స్ కార్యక్రమం బంద్ చేసి పెట్రోల్ డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్నటువంటి సుంకం 39 రూపాయలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.మీకు అంత ప్రేమ రాష్ట్ర ప్రజల పైన ఉన్నది కదా! అది కపట ప్రేమ అనేది మాకు తెలుసు.కానీ మీరు ఆ ప్రేమను కనబరుస్తున్నారు కాబట్టి మీ కాంగ్రెస్ ప్రభుత్వం విధిస్తున్న 39 రూపాయల సుంకాన్ని తగ్గించినట్లయితే రాష్ట్ర ప్రజల పైన భారం కూడా తగ్గుతుంది.మీరు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను కొనుగోలు చేయడం మర్చిపోయి వడ్లను కొనుగోలు చెయ్యకుండా ఈ సైకిల్ యాత్రల పేరుతోటి బిల్డఫ్ లు ఇచ్చే కార్యక్రమాలు బంద్ చేయండి బీర్ల ఐలన్న.మీకు అంత ప్రేమ ఉంటే ప్రజలపై మీరు అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే మద్యం రేట్లను పెంచడం జరిగింది.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను కొనుగోలు ఎందుకు చేయడంలేదు. అది మీకు కనబడడం లేదా!మీ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యంపై ధరలు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు మాకు సమాచారం కూడా ఉంది దీనిపైన మీరు ఏం స్పందిస్తారు.మీరు ఇలాంటి యాత్రల తోటి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేసి ప్రజలను ఏదో చేద్దాం అనుకుంటే మాత్రం రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తున్నది.వచ్చిన తర్వాత మీరు ఏ విధంగా అయితే డబ్బులు దోచుకుని పిచ్చి ప్రేలాపాలకు పాల్పడుతున్నారో వాటిని ఎండగడతామని భారతీయ జనతా పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం అని భారతీయ జనతా పార్టీ మూటకొండూర్ మండల కమిటీ తరపున అధ్యక్షులు యెల్లాంల శ్రీధర్ రెడ్డి అన్నారు.



# ఉపాధి హామీ కార్మికులకు మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ ప్యాకెట్లును అందచేసిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్

**ఆత్మకూరు(ఎం),మే22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామములో శుక్రవారం రోజు మాహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు మెడికల్ కిట్టు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్మినేటీ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్రాముల ధనలక్ష్మి, ఆశా వర్కర్ బెజ్జంకి రేణుక, ఉపాధి హామీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.





## చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ మే 22, మిర్రర్ ప్రతినిధి:** చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతున్న నేపథ్యంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్.బి.నగర్ జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఈ.ఈ. రోహిణి తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నెలన్నర క్రితం తవ్విన రోడ్డు పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అండర్‌పాస్ వద్ద సగం రోడ్డు మాత్రమే పూర్తి చేసి మిగిలిన పనులను మధ్యలో నిలిపివేయడంతో హయత్‌నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యూ-టర్న్ కోసం ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. ప్రతి రోజు వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గండికోట శ్రీనాథ్, ఛాతిరి మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్



**సంస్థాన్ నారాయణపురం, మే 22(క్రైమ్ మిర్రర్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల సిఫారసుతో మండలానికి మంజూరు అయిన రూపాయలు 80 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యపరంగా వైద్య పరంగా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సామాజిక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి తెలంగాణ ప్రజలకు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి నియంత్రత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో కరంటోతు శ్రీనివాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ, కరెంటోతు భిక్షపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కురుమిద్ద గోపాలు,చుక్క స్వామి, బాలగోని మల్లేష్ గౌడ్,ఈద శంకరయ్య, పానుగోతు బాలునాయక్, వద్య శంకర్ నాయక్, సరిపల్లి సత్యనారాయణ, సిరి పంగి బాలకృష్ణ, కురుమిద్ద అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# "భూమి కోసం వృద్ధుడి పోరాటం.. రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన"



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల వైద్యాధికారి రవిశంకర్ (82) తన భూమి వివాదానికి పరిష్కారం కోరుతూ జిన్నారం మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. రెవెన్యూ శాఖ చేసిన పొరపాటుతో తమ భూమి ఇతరుల పేరుపై నమోదైందని ఆరోపిస్తూ న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు. రవిశంకర్ బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, శివానగర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 172/ఇ లో ఉన్న 14 గుంటల భూమిని రవిశంకర్ 2007లో కొనుగోలు చేశారని, అప్పట్లో పాత పాస్‌బుక్ కూడా జారీ అయిందన్నారు. అనంతరం కొత్త పాస్‌బుక్‌ల ప్రక్రియలో తమ భూమికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై నమోదు జరిగిందని ఆరోపించారు. రవిశంకర్ కుమారులు అమెరికాలో ఉండటంతో భార్యాభర్తలు అక్కడే నివసిస్తూ వచ్చారని, ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదు నెలల క్రితం భారత్‌కు వచ్చి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఈ విషయమై 11 జూన్ 2025 న ప్రజాపాలన కార్యక్రమంలో కూడా ఫిర్యాదు అందజేసినప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. తహశీల్దార్, ఆర్డీఓ, ఎమ్మార్వో అధికారులను పలుమార్లు కలిసినా "ప్రపోజల్ పంపించాం" అనే సమాధానం మాత్రమే వస్తోందని, అదనపు కలెక్టర్‌ను కలిసినా సమస్యపై స్పందన లభించలేదని బంధువులు ఆరోపించారు. వయోభారంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, ఇటీవల బాత్‌రూమ్‌లో జారి పడటంతో చికిత్స కోసం భారీగా ఖర్చు అయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. నెల రోజుల్లో తిరిగి అమెరికాకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. తన సమస్య పరిష్కారం అయ్యే వరకు కార్యాలయం ముందు నుంచి వెళ్లబోనని రవిశంకర్ స్పష్టం చేసినట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనలో వృద్ధుడికి ఏదైనా అనర్థం జరిగితే దానికి రెవెన్యూ శాఖే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. ఈ వివరాలు రవిశంకర్ కుటుంబ సభ్యులు మరియు బంధువులు చేసిన ఆరోపణల ఆధారంగా అందించబడినవి. అధికారుల స్పందన అందాల్సి ఉంది.

# నెల గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయలేని ప్రభుత్వం

### ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల నిరసన

### తాళం వేసిన కార్యాలయానికి వినతిపత్రం అతికించిన వైనం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** జిన్నారం మండలంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. రైతులు నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ… రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో వడ్లు కొనుగోలు కేంద్రాల వద్ద, రైతులు ఆరబోసిన ప్రదేశాల్లోనే పేరుకుపోయి ఉన్నాయని ఆరోపించారు. వర్షాలు వస్తే రైతులు తీవ్ర నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు రోజులు గడుస్తున్నా కొనుగోలు ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో రైతుల ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అయితే కార్యాలయ సమయం ఉదయం 11 గంటలు దాటినా ఎమ్మార్వోతో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. దీంతో ఆగ్రహించిన బీజేపీ నాయకులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, తాళం వేసి ఉన్న కార్యాలయ ద్వారానికి తమ వినతిపత్రాన్ని అతికించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ధాన్యం కొనుగోళ్లను అత్యవసరంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, కురుపల్లి నర్సింగరావు, జిన్నారం మండల బీజేపీ అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, కౌన్సిలర్లు కుమార్ స్వప్న, రాజేందర్ రెడ్డి, వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూడూరి సుధాకర్, నాయకులు శ్రీనివాస్, యాదవ్, దుబ్బ శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# దేశవ్యాప్త కులగణన భాద్యత ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వానిదే.

- మహాబలుడైన మోదీ బీసీల పట్ల చొరవ చూపకపోవడమే అసలు సమస్య..
- బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు కులగణన అసలైన కొలమానం..
- తెలంగాణలో కులగణన జరిగినా ఆచరణలో ప్రతిబింబించని ఫలితాలు
- దాసు సురేశ్ ,బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు

**హైదరాబాద్ మే 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ నాయకత్వంలో బషీర్‌బాగ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు సురేశ్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు "కులగణన ప్రభుత్వ విధానమే" అని, "దేశ అభివృద్ధికి కులగణన అడ్డంకి కాదు" అని చేసిన వ్యాఖ్యలను సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని దాసు సురేశ్ తెలిపారు . దేశవ్యాప్త కులగణన అమలుకు కేంద్ర ప్రభుత్వ నిబద్ధతే అసలైన కొలమానమని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్-370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, రామజన్మభూమి ఆలయ నిర్వహణ వంటి అంశాల్లో చొరవ చూపి ఆయా కఠిన సమస్యలకు పరిష్కారం చూపినప్పటికీ , బీసీలకు చెందిన నాయకుడిగా ఎదిగిన ప్రధాని దేశవ్యాప్త కులగణన విషయంలో ముందడుగు వేయకపోవడం బాధాకరమని విమర్శించారు. గతంలో సుష్మా స్వరాజ్, రాజ్‌నాథ్ సింగ్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, కేంద్రం ద్వంద్వ వైఖరి అనుసరిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత జనగణన ప్రక్రియలో బీసీలకు ప్రత్యేక కేటగిరీ లేకపోవడం, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బీసీలకు చట్టసభల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

**డిమాండ్లు:**

- దేశవ్యాప్తంగా వెంటనే కులగణన నిర్వహించాలి.
- బీసీలకు చట్టసభల్లో 27% రిజర్వేషన్లు కల్పించాలి.




- మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా ఏర్పాటు చేయాలి.
- బీసీ సంక్షేమం కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.
- క్రిమిలేయర్ విధానాన్ని పునఃసమీక్షించి తొలగించాలి.

తెలంగాణలో కులగణన పూర్తయినప్పటికీ , ఫలితాల ఆధారంగా బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా అవకాశాలు, ప్రాతినిధ్యం, నిధులు కేటాయించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే తమ విధానాలను మార్చుకుని నిజమైన ప్రజాపాలన నిర్వహించాలన్నారు., లేనిపక్షాన ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి మహిళా విభాగం నాయకులు పోశాల సరస్వతి (సీఈఓ), మిరియాల శ్రీలత, పులిపాపుల జ్యోతి, కొత్తూరు శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

# "స్పార్క్" తో ఖాకీ కిడ్స్‌కు విజయ మార్గం చూపిన జిల్లా ఎస్పీ

- ఖాకీ కుటుంబాల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్
- లక్ష్యం, క్రమశిక్షణతోనే విజయం సాధ్యం: జిల్లా ఎస్పీ
- పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఖాకీ కిడ్స్‌కు ప్రత్యేక మార్గదర్శనం
- విద్య, వ్యక్తిత్వ వికాసంపై 'స్పార్క్' కార్యక్రమంలో అవగాహన
- ఖాకీ కిడ్స్ కోసం స్టడీ హాల్ ఏర్పాటు దిశగా జిల్లా పోలీసు శాఖ
- భవిష్యత్ విజయాలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి: ఎస్పీ పరితోష్ పంకజ్
- పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లలు, పోలీసు సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధి సాధించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'స్పార్క్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని ఖాకీ కిడ్స్‌కు భవిష్యత్తులో ఉన్న అవకాశాలు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య సాధన, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే విజయాన్ని సాధించడం సులభమని అన్నారు. ఆధునిక సాంకేతికతను సానుకూలంగా వినియోగించుకొని విద్యా రంగంలో రాణించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గత సంవత్సరాల మోడల్ ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయడంతో పాటు రోజువారీగా వార్తాపత్రికలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఖాకీ కిడ్స్‌కు మరింత ప్రోత్సాహం అందించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్టడీ హాల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే పోలీసు సిబ్బంది విధులతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తు, పిల్లల విద్యాభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్హత కలిగిన పోలీసు సిబ్బంది కూడా సమయాన్ని వినియోగించుకుని పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ 'స్పార్క్' కార్యక్రమాన్ని ఖాకీ కిడ్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది, ఖాకీ కిడ్స్ మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# క్రిస్టియన్ సంక్షేమానికి పెద్దపీట.. పటాన్‌చెరు నూతన చర్చి ప్రారంభం

### భక్తి భావన పెంపొందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** నియోజకవర్గంలోని క్రిస్టియన్ సోదరుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ జీఎంఆర్ మార్గ్‌లో నూతనంగా నిర్మించిన చర్చిని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల్లో ఆధ్యాత్మికత, భక్తి భావన పెంపొందించడంలో చర్చిల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రేమ, దయ, క్షమాగుణం, నిస్వార్థ సేవ వంటి విలువలను సమాజానికి అందిస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో ఇప్పటికే 30కి పైగా చర్చిల నిర్మాణానికి సహకరించినట్లు గుర్తు చేశారు. నూతన చర్చి నిర్మాణానికి కూడా ప్రభుత్వంతో చర్చించి భూమి కేటాయింపునకు కృషి చేసినట్లు తెలిపారు. చర్చి అభివృద్ధికి భవిష్యత్తులోనూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చర్చి ఫాదర్ ఆండ్రూస్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు యువతకు ఆదర్శం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్య, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, సమానత్వ భావనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి,జిల్లా అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## పలు ప్రజా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

**బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** బీరంగూడ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్య, పారిశుద్ధ్య లోపాలు, అక్రమ నిర్మాణాలు, తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ.. సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, మండల్ కన్వీనర్ రాకేష్ గుప్తా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి కి విద్యార్థి సంఘాల శుభాకాంక్షలు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** సంగారెడ్డి జిల్లాకు నూతన అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి గారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ పోరాటాలకు సహకారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పవన్, నరేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

**చౌటుప్పల్,మే 22,క్రైమ్ మిర్రర్:**బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు మీద చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీద, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ మీద సోషల్ మీడియాలో చేస్తున్న నిరధార,అసత్య ప్రచారాలు చేస్తున్నారని,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము,ధైర్యం లేక బిఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శమని అన్నారు. ఒక వ్యక్తి కష్టపడ్డి ఎదిగి ఆర్థికంగా బలపడి ఒక కారు కొంటే దాని కూడా ఓర్వలేకపోతున్న మీ కుటిల బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అని పచ్చ కామెర్లు వచ్చినోడుకి లోకం అంత పచ్చగా కన్పిస్తది అన్నట్టు మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు అవినీతీ, అక్రమాలు చేస్తూ డబ్బే పరామవధిగా మీరు వ్యవహారించారు కాబట్టి,మేము కష్టపడి సంపాదించిన మీకు అలా అనిపియ్యడంలో ఆశ్చర్యం ఏమి లేదని ఎద్దేవ చేశారు. కానీ మేము పని చేసేది నిక్కసైన నిజాయతీ గల నాయకుడు రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో అని కాంగ్రెస్ పార్టీలో కానీ,మునుగోడు నియోజకవర్గంలో కానీ అవినీతికి తావు లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. మీరు మీ పింక్ మీడియా కలిసి ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన తెలంగాణ సమాజానికి, మునుగోడు ప్రజలకు రాజగోపాల్ రెడ్డి అంటే ఏంటో తెలుసునని అన్నారు. ఇంకొకసారి ఇలాంటి పెయిడ్ చానెల్స్, పెయిడ్ అకౌంట్స్, పింక్ సోషల్ మీడియా నుండి అసత్య వార్తలను ప్రచారం చేస్తే బీఆర్ఎస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. -కావాలనే నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు: పబ్బురాజ్ గౌడ్ బీఆర్ఎఫ్ నాయకులు సోషల్ మీడియాలో,ట్విట్టర్ ,ఫేస్బుక్, పింక్ మీడియా వంటి



వాటిలలో తాను కారు కొనుగోలు చేసిన విషయంపై తనపై అసత్య ప్రచారాలను చేస్తున్నారని మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా తనని ఎదుర్కొనే దమ్ము,ధైర్యం లేక కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను అనేక సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, గ్రామ సర్పంచిగా చేశానని ఏనాడు తాను అవినీతికి పాల్పడ లేదని గుర్తు చేశారు. ఒక సామాన్య వ్యక్తిగా తాను ఒక కారు కొనుక్కుంటే తప్పేమిటి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగు జాడలో నడుస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువంటి తప్పు చేయరని మరోమారు గుర్తు చేశారు. తనపై కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాల పెంపు చారిత్రాత్మకం

**రామకృష్ణాపూర్, మే 22(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాలను 39.45 శాతం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ కొనియాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అవుట్‌సోర్సింగ్ కార్మికులు,పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు కార్మికులతో కలిసి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పిన్నింటి రఘునాథరెడ్డి, వోడ్నాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా నిత్యావసర వస్తువులు,ఇంధన ధరలు భారీగా పెరిగినా,గత పాలకులు కార్మికుల జీతాలను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి,శాస్త్రీయ పద్ధతిలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా (మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు,గ్రామీణ ప్రాంతాలు),కార్మికులను నాలుగు కేటగిరీలుగా (అన్‌స్కిల్డ్, సెమీ-స్కిల్డ్, స్కిల్డ్, హెవీ-స్కిల్డ్) విభజించి ఈ వేతనాల పెంపును వర్తింపజేశారని వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ,గ్రామ పంచాయతీ, భవన, రోడ్డు నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి 11 లక్షల మంది అసంఘటిత, అవుట్‌సోర్సింగ్ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నిండాయని హర్షం వ్యక్తం చేశారు. స్వర్గీయ కాకా వెంకటస్వామి కాలం నుండి వారి కుటుంబం కార్మిక సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తోందని,నేడు మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం అదే బాటలో నడుస్తూ అసెంబ్లీలో గిగ్ వర్కర్ల బిల్లును పాస్ చేయించడంతో పాటు,కనీస వేతనాల పెంపునకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జంగంకళ,వైస్ చైర్‌పర్సన్ సాగర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, ఉపాధ్యక్షుడు ఆకుల రాజయ్య,కాసర్ల ప్రకాష్, మంద సృజన,ప్రధాన కార్యదర్శులు బత్తుల వేణు, మేకల సురేందర్,వేల్పుల సత్యనారాయణ,అధికార ప్రతినిధి మాదాసు రాజు కుమార్,కార్మిక సంఘాల నాయకులు,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, మహిళా సాధికారికతకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో
- రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది వెయ్యి ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ఒక్కోటి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధిగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిర శక్తి మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు 163 కొత్త చికిత్సలను చేర్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 90 శాతం వైద్య సేవలు జిల్లాలోనే అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 వేల నర్సింగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 16 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మొత్తం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. సిబ్బంది, మందుల కొరతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సనత్‌నగర్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రిని జూన్ నెలలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తోందన్నారు. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక పాలన అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి, టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రదర్శించిన ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రోన్ సాంకేతికత తదితరాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సి.డి.సి చైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలకు బ్రేక్..!

- ల్యాబ్ సిబ్బంది లేక రోగుల పడుతున్న ఇబ్బందులు
- ఖాళీ కుర్చీ దర్శనం.. పరీక్షల కోసం రోగుల నిరీక్షణ
- ప్రభుత్వ ఆసుపత్రిలో సేవల లోపం.. ప్రైవేట్ వైపు ప్రజల పరుగులు
- నెల రోజులుగా రక్త పరీక్షలు నిలిచిపోయాయా..?
- వైద్య సేవల్లో నిర్లక్ష్యం.. చర్యలు ఎప్పుడు..?
- ఉచిత వైద్యం కోసం వస్తే.. అదనపు ఖర్చుల భారం
- రోగుల ఆవేదన: సిబ్బంది కొరతకు చెక్ పెట్టాలి
- ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అందక ప్రజల్లో అసంతృప్తి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** జిన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలు నిర్వహించే సిబ్బంది లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నెల రోజులుగా రక్త పరీక్షలు నిర్వహించే ఉద్యోగి విధులకు హాజరు కావడం లేదని, దీంతో ల్యాబ్ సేవలు సక్రమంగా అందడం లేదని పలువురు రోగులు వాపోతున్నారు. వైద్యులు పలు రకాల రక్త పరీక్షలు సూచించినప్పటికీ, పరీక్షలు నిర్వహించే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులు నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నిస్తే ఉద్యోగి సెలవులో ఉన్నారని లేదా ఆసుపత్రి పనుల నిమిత్తం బయటకు



వెళ్లారని సమాధానం చెబుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. దీంతో అత్యవసరంగా పరీక్షలు చేయించుకోవాల్సిన వారు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఉచిత వైద్యం కోసం వస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని, ల్యాబ్ సేవలు నిరంతరంగా అందేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# బండ్లగూడలో "మారా ఆరాధన మందిరం" ప్రారంభం

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడ జీఎంఆర్ మార్గ్ కాలనీలో నూతనంగా నిర్మించిన "మారా ఆరాధన మందిరం" ప్రారంభోత్సవ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎంఫీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారా ఆరాధన మందిర సంఘ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభువైన యేసుక్రీస్తు కృపతో నిర్మితమైన ఈ ఆరాధన మందిరం విశ్వాసులకు ఆధ్యాత్మిక కేంద్రంగా, ఆశీర్వాదాల నిలయంగా నిలవాలని ఆకాంక్షించారు. దేవుని ప్రేమ, శాంతి ప్రతి కుటుంబంలో నిండాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే సంఘ అభివృద్ధి, విశ్వాసుల సేవలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు, స్థానిక క్రైస్తవ సహోదరులు, ఎంఫీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ...

- ఐకెపి వివోఏ ల నిరవధిక సమ్మె

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వివోఏ లు శుక్రవారం కల్వకుర్తి మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఏళ్ల కాలంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏలను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగుల గుర్తిస్తూ నెలకు 20,000 వేలు వేతనం ఇస్తూ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హులైన వివోఏ లను సీసీ లుగా గుర్తించి జీవో నెంబర్ 58ను సవరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి వివోఏ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వివోఏ ల సంఘం అధ్యక్షుడు రాఘవేందర్, గౌరవ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రజిత, కోశాధికారి రాణి శ్రీనివాస్ గౌడ్, దేవయ్య, ఎల్లయ్య, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

**కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మున్సిపాలిటీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలోని వివిధ ఛాంబర్ లను చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, 22వ వార్డు కౌన్సిలర్ కొల్లోజు రాజేష్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎంత మంది రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు వారి హాజరు శాతం పట్టికను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంట మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బిల్లు చెల్లింపుల కోసం లంచం.. ఏసీబీకి చిక్కిన ఏడీఈ



**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22:** మెదక్ జిల్లాలో లంచం తీసుకుంటూ నర్సాపూర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ రమణారెడ్డి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. బిల్లు చెల్లింపుల కోసం ఓ కాంట్రాక్టర్ నుంచి నగదు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో రూ.25 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో రమణారెడ్డిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# పీఏసీఎస్ ఛైర్మన్ పదవి లంబాడిలకు కేటాయించాలి

**గిరిజన రాష్ట్ర నాయకులు నేనావత్ జలంధర్ నాయక్**



**సంస్థాన్ నారాయణపూరశీ, మే 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో గిరిజన రాష్ట్ర నాయకులు నేనావత్ జలంధర్ నాయక్ మాట్లాడుతు నారాయణపురం మండలం లో వెనుక బడిన గిరిజన లంబాడి జనాభా ఎక్కువ ఉంది కనుక లంబాడి వాళ్ళకి ఛైర్మన్ పదవి ఇవ్వలి. పీఏసీఎస్ అధ్యక్ష పదవులకు గతంలో ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఛైర్మన్ ఎన్నుకునేవారు. ప్రస్తుతం పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గతంలో ఐదేళ్ల పదవీ కాలంతో ఛైర్మన్,పాలకవర్గం పదవుల్లో కొనసాగేవారు. ప్రస్తుతం నామినేట్ పద్ధతిలో చైర్మన్ ఎంపిక జరుగుతుంది మునుగోడు నియోజకవర్గ పరిధిలో నారాయణపురం పీఏసీఎస్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయా పదవులను ఆశిస్తున్నారు. ఈ నెలాఖరు లో పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉండడటంతో లంబాడి నాయకుల పేర్లను పరిశీలించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభ్యర్థిస్తునాను.

# రాజన్న బాటలో రైతులకు సేవ చేస్తా...

**పిఎసిఎస్ ఛైర్మెన్ పదవికి అవకాశం కల్పించాలి**

**మాజీ డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్**



**సంస్థాన్ నారాయణపురం, మే 22(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోయే పిఎసిఎస్ ఛైర్మెన్ ల నామినేటెడ్ పదవులలో నారాయణపురం సొసైటి ఛైర్మన్ పదవికి అవకాశం కల్పించాలని మాజీ డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్ కోరారు. కాంగ్రెస్ పార్టీ లో1992 నుండి పార్టీ కుటుంబ సభ్యునిగా,క్రీయాశీల కార్యకర్త గా,బూత్ అధ్యక్షులుగా,యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పనిచేయడం జరిగింది. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో పార్టీ అభిరుద్దికి కృషి చేయాడం తో 2013 లో పిఎసిఎస్ ఎన్నికల్లో 3వార్డ్ డైరెక్టర్ గా గెలిచి వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేనప్పటికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీ నమ్మిన బంటుగా ఉంటూ 24 గంటలు మండల ప్రజలకు, రైతంగానికి అందుబాటులో ఉంటూ మండల సీనియర్ నాయకులను కలుపుకుని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పై రైతాంగా సమస్యలపై, ముఖ్యంగా మండల లో కరువు కాటకాల వల్ల, సాగు జాలాల సమస్య,రాచకొండ భూ సమస్య, రైతుల పక్షాన తహసీల్దార్ జిల్లా కలెక్టరెట్ కార్యాలయాల ముందు పికేటింగ్, ధర్నాలు, నిరసనలు చేయడం జరిగింది. 2013 - 2020 వరకు పదవికాలంలో సొసైటీ నుండి రైతులను ఆర్థికభిరుద్ధికి దీర్ఘ కలికా రుణాలు ఇప్పించి కోళ్ల ఫామ్ నిర్మించడం , స్వల్ప కలికా పంట రుణాలు ఎక్కువ మొత్తంలో ఇప్పించడం, చిరు వ్యాపారులకు రుణాలు ఇప్పించడం, విత్తనాలు,ఎరువుల కొరత, యూరియా కొరత లేకుండా చూడటం జరిగింది. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మార్కెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఒక రైతుగా నిత్యం ప్రజలకు , రైతులకు సేవకు గుర్తింపుగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోదండ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ కమిటీ ఉపాధ్యక్షులు నియమించగా మరింత ఉత్సహంతో మండల స్థాయిలో నే కాకా జిల్లా స్థాయిలో రైతులకు సేవలు అందించడం జరిగింది. నా నిజాయితీ పనితీరు,కృషి పట్టుదల, పోరాటలను గుర్తించి నామీద నమ్మకంతో డీసీసీ, టీపీసీసీ నాయకత్వాలు కలిసి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. మండల లో 31గ్రామాలలో బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేస్తూ మండల నాయకులను ఐక్యం చేసి అన్నిశాఖ లలో కమిటీలు వేయడం వారికీ ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ అధికారులతో పనిచేయించడం జరిగింది. సర్పంచ్, ఎంపిటీసీ, ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలో పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం పనిచేయడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా పార్టీ కీ పనిచేస్తున్న బీసీ బిడ్డ గా ముఖ్యంగా రైతు బిడ్డ గా నాపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు ఉన్నాయని . రైతులను, సొసైటిని మరింత ఆర్థికభిరుద్ది కీ కృషి చేస్తానని తెలిపారు.

# పర్వేద గ్రామపంచాయతీ పనులు వేగవంతం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పర్వేద గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, వెటర్నరీ ఆసుపత్రి, డ్వాక్రా భవనం తదితర ప్రభుత్వ భవనాలకు అవసరమైన మైనర్ వర్కులు చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాలకు మరమ్మతులు చేయడంతో పాటు, పెయింటింగ్ పనులు కూడా నిర్వహించడం గ్రామానికి కొత్త శోభను తీసుకువచ్చింది. ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర కార్యాలయాల పరిసరాలను శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడం వల్ల గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా పెయింటింగ్ జరగక భవనాలు వెలిసిపోయిన పరిస్థితి ఉండగా, ప్రస్తుతం అన్ని భవనాలు నూతన రూపును సంతరించుకున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ




సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టబడినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రభుత్వ భవనాల సంరక్షణ విషయంలో సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రజలు అభినందిస్తున్నారు. రైతులకు వర్షాకాలంలో కరెంటు వలన ఇబ్బంది పడకుండా లూజు అయిన విద్యుత్ వైర్లు విరిగిపోయిన స్తంభాలు కొత్తగా అమర్చడం జరుగుతుంది. కొత్త ట్రాన్స్ఫారంలు ఆఫీసులకు సైడ్ విండోస్ . ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తానే స్వయంగా తన సొంత నిధులతో కట్టిస్తానని కూడా ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లుపర్వేద గ్రామ పంచాయతీ సర్పంచ్ సురేందర్ గౌడ్ వెల్లడించారు.

# గంజాయి సేవిస్తూ ముగ్గురు పట్టివేత

**కోర్టు ఆదేశాలతో 15 రోజుల పునరావాస కేంద్రానికి తరలింపు**



**రామకృష్ణాపూర్, మే 22: క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, కోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించారు. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వెంటాడి పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా తాము గంజాయి సేవించినట్లు అంగీకరించినట్లు తెలిపారు. దీంతో ఘటనపై పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా, ముగ్గురికి గంజాయి సేవించినట్లు వైద్యులు నిర్ధారించినట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల అనంతరం నిందితులను స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి వారిని 15 రోజుల పాటు డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. గంజాయి సేవించిన వారిని గుర్తించి పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ శ్రీధర్‌తో పాటు పోలీస్ సిబ్బంది సంజీవ్, అఖిల్‌రెడ్డిలను ఉన్నతాధికారులు అభినందించారు.